# ప్రభుత్వ సంక్షేమ పథకాలను
# ఇంటింటికీ అందించాలి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

- రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్
- రామయ్యపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 50 మంది బీఆర్ఎస్‌లో చేరిక

ధర్మపురి, అక్టోబర్ 4: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్యకర్తలకు సూచించారు. రామయ్యపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బుధవారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన బోగ రమేశ్, కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌడ సంఘం నాయకులు మొత్తం 50 మందికి పైగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పార్టీలో క్రమశిక్షణతో మెలగాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి గ్రామాల్లో చర్చ జరగాలన్నారు. ఇక్కడ నాయకులు తదితరులున్నారు.

## ఏఎస్ఐ కుటుంబానికి పరామర్శ

వెల్గటూర్ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కల్యాడపు రాజమల్లయ్య కుటుంబసభ్యులను మంత్రి ఈశ్వర్ బుధవారం పరామర్శించారు. రాజమల్లయ్య కుమారుడు శ్రీనివాస్‌తో మాట్లాడి మృతికి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మంత్రి వెంట డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, ఆర్బీఎస్ మండలాధ్యక్షుడు సౌళ్ల భీమయ్య, ఆర్బీఎస్ పట్టణాధ్యక్షుడు వొడ్నాల మల్లేశం, నాయకులు సంగి శేఖర్ ఉన్నారు.

## గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ పత్రాల అందజేత

ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ అందజేశారు. మంత్రి ఈశ్వర్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- మసీద్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

జగిత్యాల, అక్టోబర్ 4: మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 11వ వార్డు అమీనాబాద్‌లో డీఎంఎఫ్‌టీ నిధులు రూ. 5 లక్షలతో నిర్మించిన మసీద్ కమ్యూనిటీ హాల్‌ను డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో ప్రమాదాల నివారణకు రూ.18 కోట్లతో బ్లాక్ స్పాట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామని చెప్పారు. గుట్ట రాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు, జామా మసీద్, ఉర్దూ ఘర్, ఖబ్రస్తాన్‌కు నిధులు మంజూరు చేశామన్నారు. ప్రతిపక్ష నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి వారి కండ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రోడ్డు వెడల్పులో దుకాణాలు కోల్పోయిన వీధి వ్యాపారులకు సైతం షెడ్లు ఏర్పాటు చేసి అందిస్తున్నామన్నారు. మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు అభివృద్ధి చేశామని, మైనార్టీ జూనియర్ కళాశాల, గురుకుల పాఠశాల ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాలె లత-శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, మైనార్టీ పట్టణాధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, అమీనా బాద్ మజీద్ అధ్యక్షుడు రహీం భాయ్, సెంట్రల్ ముస్లిం కమిటీ ఉపాధ్యక్షుడు ముకీం, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు తాజొద్దీన్, నాయకులు తయ్యాబ్ అలీ, అబ్దుల్లా, గయాసొద్దీన్, జకీర్, అమీర్, ప్రవీణ్ రావు, క్రాంతి, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## టీజీసీటీఏ సభ్యుల వినతి

జగిత్యాల టౌన్, అక్టోబర్ 4: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల అసోసియేషన్ జిల్లా శాఖ సభ్యులు బుధవారం లక్ష్మీపూర్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు ఐదు సంవత్సరాలుగా ఒకే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నామని, అధ్యాపక, సిబ్బందికి తక్షణమే సాధారణ బదిలీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందించి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీజీసీటీఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ హర్‌జ్యోతికౌర్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బీ చంద్రశేఖర్, మహిళా కార్యదర్శి జీ మానస, సభ్యులు బండి అశోక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం..



వెల్గటూర్ మండలానికి వ్యవసాయ డిగ్రీ కళాశాల మంజూరైన సందర్భంగా పాశిగామ, స్తంభంపల్లి, వెల్గటూర్ గ్రామాలకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పాశిగామ హరిత హోటల్ వద్ద సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, ఈశ్వర్ చిత్రపటాలను ఉంచి వేర్వేరుగా పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కునమల్ల లక్ష్మి, జడ్పీటీసీ సుధారాణి, ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, వైస్ చైర్మన్ రవి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాంచంద్రగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులున్నారు. **- వెల్గటూర్, అక్టోబర్ 4**

GAYATRI BANK गायत्रि बैंक గాయత్రి బ్యాంక్
THE GAYATRI CO-OPERATIVE URBAN BANK LTD.,

జగిత్యాల శాఖ, జి॥ జగిత్యాల (తెలంగాణ రాష్ట్రం),

**స్వాధీనతా ప్రకటన (రూల్ 8(i)) (సిరాస్థి కొరకు)**

ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., జగిత్యాల శాఖ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్టు (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 లోని రూలు 3తో చదువుకోవల్సిన సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సదరు నోటీసులో తెలిపిన రూ॥1,27,50,285/- (అక్షరాల రూపాయలు ఒక కోటి ఇరవై ఏడు లక్షల యాభై వేల రెండు వందల ఎనభై ఐదు మాత్రమే) లను మరియు తేది 01-09-2023 నుండి దానిపై వడ్డీ మరియు ఖర్చులు చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలు అయిన M/s. రాధాక్రిష్ణ బిల్డర్స్, మేనేజింగ్ పార్ట్నర్ శ్రీ కొప్పు వెంకట్ మోహన్, తండ్రి కిష్టయ్య (జీపీఏ హోల్డర్), పార్ట్నర్-2
శ్రీమతి శ్రీ శ్యామల, భర్త వెంకట్ మోహన్ 1&2 ఇ. నెం. 1-4-9, సర్వే నెం. 427/A, దుర్గరాజ కళామందిర్ థియేటర్ దగ్గర, జగిత్యాల & 2. ఇ. నెం. 9-68/C/4 రోడ్ నెం. 4, ఈస్ట్ హనుమాన్ నగర్ బోడుప్పల్, మేడిపల్లి మండలం, మేడ్చల్ జిల్లా గార్లను కోరుతూ, తేది: 18-08-2022న ఒక డిమాండు నోటీసు జారీ చేశారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున ఋణగ్రహీతలకు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు చట్టంలోని రూలు 8తో చదువుకోవల్సిన సదరు సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ సంతకదారుడు, దిగువ వివరించబడిన ఆస్తిని, తేదీ: 29 సెప్టెంబర్ 2023 రోజున స్వాధీనపర్చుకోవడం జరిగింది.

ఇందుమూలముగా ముఖ్యంగా ఋణగ్రహీతలను / హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవ్వరు ఎలాంటి లావాదేవీలను చేయరాదు. సదరు ఆస్తితో జరిపే ఎట్టి లావాదేవీలైన రూ॥1,27,50,285/- (అక్షరాల రూపాయలు ఒక కోటి ఇరవై ఏడు లక్షల యాభై వేల రెండు వందల ఎనభై ఐదు మాత్రమే) మరియు తేది 01-09-2023 నుండి దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులతో గల బకాయి మొత్తానికి, ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., జగిత్యాల శాఖ యొక్క చార్జీకి లోబడి ఉంటాయి.

-: స్థిరాస్థి వివరములు :-

**ఆస్థి వివరాలు** : ఆర్. సి. సి పైకప్పు గల బిల్డింగ్ మరియు స్థలం.
**ఎవరిపేరిట యున్నది:** 1. శ్రీ గోలి శేశగిరి, తం॥ సుబ్రమణ్యం, 2. శ్రీవతి గోలి నూతర్ శ్రీ, భ॥ శేశగిరి, 3. శ్రీమతి గోలి అపూర్వ, తం॥ శేశగిరి, 4. శ్రీ ఆవారి సాయిరాం, తం॥ శ్రీనివాస్, 5. శ్రీ లఫ్లీ సంతోష్, తం॥ భద్రయ్య, 6. శ్రీ కాటిపెల్లి లక్ష్మారెడ్డి, తం॥ రాజారెడ్డి, 7. శ్రీ కాటిపెల్లి సురేందర్, తం॥ రాజం (స్థలం యజమానులు మరియు హామీదారులు), డెవెలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటర్ని (డాక్యుమెంట్ నెం. 358/2019) హోల్డర్ M/s. రాధాక్రిష్ణ బిల్డర్స్, మేనేజింగ్ పార్ట్నర్ శ్రీ కొప్పు వెంకట్ మోహన్, తండ్రి కిష్టయ్య.
**ఇంటి / ప్లాటు నంబరు :** సర్వే నెం. 118, 118/A, 118/E.
**వీధి/గ్రామము** : నర్సింగపూర్ రోడ్, ధరూర్ గ్రామము.
**పట్టణం / మండలం :** మండలం మరియు జిల్లా జగిత్యాల, ధరూర్ గ్రామ పంచాయతి పరిది.
**విస్తీర్ణము** : 3795.56చదరపు గజములు లేదా 3173.55 చదరపు మీటర్లు.
మొత్తం నిర్మాణంలో ఉన్న 58 ఫ్లాట్లలో, ఫాట్ నెం 208, 211, 412, 510 రుణ మంజూరు నిబంధనల ప్రకారం రిలీజ్ చేయగా మిగిలిన 54 ఫ్లాట్స్ యొక్క వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| S. No. | Flat No. | Floor No. | Plinth Area (In SFT) | Parking Area (In SFT) | Undivided Share (In Sq.Yds) | S. No. | Flat No. | Floor No. | Plinth Area (In SFT) | Parking Area (In SFT) | Undivided Share (In Sq.Yds) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 103 | Ground | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 28 | 306 | Second | 1150.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 2 | 104 | Ground | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 29 | 401 | Third | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 3 | 106 | Ground | 1150.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 30 | 403 | Third | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 4 | 108 | Ground | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 31 | 404 | Third | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 5 | 110 | Ground | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 32 | 407 | Third | 1050.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 6 | 111 | Ground | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 33 | 409 | Third | 900.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 7 | 113 | Ground | 900.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 34 | 410 | Third | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 8 | 114 | Ground | 900.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 35 | 411 | Third | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 9 | 115 | Ground | 900.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 36 | 413 | Third | 900.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 10 | 116 | Ground | 1000.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 37 | 414 | Third | 900.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 11 | 117 | Ground | 1000.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 38 | 415 | Third | 900.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 12 | 118 | Ground | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 39 | 416 | Third | 1000.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 13 | 201 | First | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 40 | 417 | Third | 1000.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 14 | 203 | First | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 41 | 418 | Third | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 15 | 206 | First | 1150.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 42 | 501 | Fourth | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 16 | 209 | First | 900.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 43 | 503 | Fourth | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 17 | 210 | First | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 44 | 504 | Fourth | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 18 | 212 | First | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 45 | 505 | Fourth | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 19 | 213 | First | 900.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 46 | 506 | Fourth | 1150.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 20 | 214 | First | 900.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 47 | 509 | Fourth | 900.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 21 | 215 | First | 900.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 48 | 511 | Fourth | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 22 | 217 | First | 1000.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 49 | 513 | Fourth | 900.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 23 | 218 | First | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 50 | 514 | Fourth | 900.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 24 | 301 | Second | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 51 | 515 | Fourth | 900.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 25 | 302 | Second | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 52 | 516 | Fourth | 1000.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 26 | 303 | Second | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 53 | 517 | Fourth | 1000.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |
| 27 | 304 | Second | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 | 54 | 518 | Fourth | 950.00 | 60.00 (In Stilt Floor) | 42.17 |

-: మొత్తం బిల్డింగ్ యొక్క హద్దులు :-

**తూర్పు:** 40 ఫీట్ల వెడల్పు గల రోడ్డు., **పడమర :** శ్రీ కొలగాని రాజం మరియు శ్రీ దండె నర్సయ్య గార్ల ఖాళీ స్థలం.
**ఉత్తరం:** శ్రీ మద్దులపెల్లి వెంకటి గారి ఖాళీ స్థలం. **దక్షిణం :** శ్రీ మద్దులపెల్లి లక్ష్మీరాజం గారి ఖాళీ స్థలం.

సం/- అధీకృత అధికారి.
స్థలం: జగిత్యాల, తేది: 04-10-2023
ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., జగిత్యాల శాఖ